కథ

# నందన వనం

సూర్ ్యదయానికి ముందే లేచి తలారా స్ ్నానం చేసి తను అపురూపంగా పెంచుకు ్న పెరటితోటలోకి వచ్చింది సంధ్య.

ప్రాతఃకాలపు చల్లదనం, పలుచని మ మతెరల వెనుకగా పరచుకుంటున్న గోరువెచ్చని సూర్యకాంతి ఆమె ఏవో భావనా లోకాల్లోకి తీసుకెళతాయి. రంగు రంగుల సీతా క చిలుకగా మారి పువ్వు పువ్వునీ ముద్దాడాలనే కోరికతో ఆమె ఉ ిరిబిక్కిరౌతుంది.

''సంధ్యా'' పిలుస్తున్నాడు సూర్యం.

కానీ భావనా ప్రపంచంలో విహరిస్తున్న ంధ్యకి అతడి మాటలు వినబడలేదు.

అరవిచ్చిన గులాబీలూ, వెన్నముద్దల్లాం నందివర్ధనాలూ, గాలికి గంధం పూసే విరజాజులూ ఆమెని చూసి నవ్వుతున్నట్టున్నాయి. సంధ్యకి అవి పూలమొక్కలుగా కనిపించవు. తల్లి ఆగమనాన్ని చూసి కేరింతలు కొట్టే పసికూనల్లా కనిపిస్తాయి.

ఆమెకు మొక్కలంటే ప్రాణం. అందుకే తను కాపురానికొచ్చిన కొత్తల్లోనే పెరటినంతా శుభ్రం చేసి రకరకాల పూలమొక్కలు నాటింది. అంతవర అడవిలా పడివున్న పెరడంతా కొద్దికాలంలోనే నందనవనంలా మారింది.

రోజూ ఉదయాన్నే లేచి స్నానం చేసి కొ సేపైనా ఆ మొక్కల మధ్య గడపకపోతే ఆమెకు ఆరోజు జీవితంలో ఏదో ల్పోయినట్టే వుంటుంది.

''సంధ్యా'' ఈసారి బిగ్గరగా పిలిచాడు సూర్యం. ఒక్కసారిగా ఉలిక్కిపడింది సంధ్య.

సూర్యానికి టీ ఇవ్వాలి అనుకుంటూ ాావిడిగా వంటింట్లోకి వచ్చింది. సూర్యం కూడా తనతోపాటే నిద్రలేస్తాడు. మోషన్ కోసమని ఏవో పరీక్షలకి చదువుకుంటాడు. అతడికి ప్రతి అరగంట టీ అందించాలి తను.

తను పొద్దుటే అలా మొక్కల్లో తిరగడ అతడికిష్టం వుండదు. ఏ పనిచేసినా ప్రొడక్టివ్‌గా వుండాలంటాడు. 'చూడ నీతోపాటు నేనూ నిద్ర లేచాను, నువ్వు లేజీగా ఆ మొక్కలతో కాలక్షేపం చే టైంలో నేను ఎన్ని పేజీలు చదివానో చూడు' అంటాడు. అతడి ఉద్దేశ్యం తను అలా పెరట్లో తిరగడం శుద్ధ టైం వేస్టు.

'ఏం చేస్తాం, ఎవరి మనస్తత్వం వారి మరిగిన టీని కప్పులోకి వడబోస్తూ అనుకుంది సంధ్య.

సూర్యానికి ఓ కప్పు ఇచ్చి తనూ ఓ కప తీసుకుంది.

ఇంతవరకూ వున్న మంచు తెరలు రిగిపోయాయి. బాలభానుడు తూరుపు దిక్కున పూసిన ఎర్రమందారం ఉన్నాడు. తన సహస్ర బాహువులతో ప్రకృతిని ఆలింగనం చేసుకుని చైతనా ్య కలిగిస్తున్నాడు. రోజూ చూసే సూర్యోదయమైనా ప్రతిరోజూ కొత్తగానే అ పిస్తుంది సంధ్యకి.

''సూర్యరశ్మితో స్కూటర్లూ, కార్లూ డిపేరోజు వస్తే బాగుండు. ఈ పెట్రోలు ఖర్చు తప్పుతుంది'' సంధ్య వెనుకనుంచొని ఆకాశం వంక చూస్తూ అన్నాడు సూర్యం.

'ప్రకృతిని చూసి ఆనందించడం చేతక మనిషి దాన్ని తన ప్రయోజనాలకెలా వాడుకోవాలి అని ఆలోచిస్తాడు' అను ంది సంధ్య.

''త్వరగా వంటకానీయి అలా మొక్క వంకా, ఆకాశం వంకా చూస్తూ కూర్చోకు. అంతకన్నా పని ముఖ్యం. ఇవాళ తొందరగా వెళ్ళాలి ఆఫీసుకి'' టవల్ భుజం మీద వేసుకుని స్నానానికెళ్ళబోతూ సంధ్యనుద్దేశించి అన్నాడు సూర్యం.

పెళ్లికి ముందు సూర్యం జాతకంతో తన జాతకం అమోఘంగా కలిసిందన్నారు శాస్త్రిగారు. కానీ పెళ్ళయ్యాక తెలిసింది అతడి మనస్తత్వం తనకి పూర్తిగా భిన్నమని.

తనకి జీవితమంటే ఓ అందమైన అనుభూతి. కానీ అతడికి జీవితం ఓ బ్యాలన్స్‌షీట్ లాంటిది. ఓ చిట్టా పద్దుల పుస్తకం లాంటిది. సాధ్యమైనంత ఎక్కువ ఆస్తులు కూడబెట్టుకోవాలనీ, బాగా సంపాదించాలనీ కోరుకుంటాడు.

సంపాదించాలనుకోవడం తప్పుకాకపోయినా తృప్తి అనేది లేకపోతే ఎంత సంపాదించినా మనిషికి మిగిలేది అశాంతి మాత్రమేననుకుంటుంది తను.

సూర్యం స్నానం చేసి తయారై వచ్చాడు.

అతడికిష్టమైన గుత్తొంకాయకూర, ములక్కాడ సాంబారూ, మామిడికాయ పప్పు డైనింగ్ టేబుల్ మీద సిద్ధమయ్యాయి.

''వంట అద్భుతంగా చేస్తావు. ఇల్లు నీట్‌గా సర్దుతావు. నాకు ఏ టైంకి ఏం కావాలో అన్నీ తెలుసు నీకు. కానీ ఒక్కటే లోపం...'' సాంబారు అన్నంలో కలుపుకుంటూ అన్నాడు సూర్యం.

''ఏమిటది?'' కుతూహలంగా అతడి వంక చూసింది సంధ్య.

''అదే ఆ మొక్కల పిచ్చి... ఆ మొక్కలకి పాదులు తవ్వడం... నీళ్ళు పొయ్యడం ఎంత టైం వేస్టు చేస్తున్నావో తెలుసా? అదే టైంలో ఏ కంప్యూటర్ కోర్సో చేస్తే... ఓ ఆర్నెల్లు నేర్చుకుంటే చాలు మా ఆఫీసులో ఓ పోస్టు ఖాళీగా వుంది. జీతం బాగానే వస్తుంది. పైగా మంచి కాలక్షేపం కూడానూ''

''నేను ముందరే చెప్పాను ఉద్యోగం చెయ్యనని. అయినా ఇప్పుడు మనకేం తక్కువని? మీ నాన్నగారికి మీరొక్కరే కొడుకు. లక్షల ఆస్తి. ఇప్పుడు ఉద్యోగం చెయ్యాల్సిన అవసరం నాకు లేదు''

సూర్యానికి కాస్త కోపం వచ్చినట్టుంది. ''నువ్వసలు ఈ కాలపు మనిషికి కావు'' అంటూ విసురుగా లేచి వెళ్ళిపోయాడు.

సూర్యం ఆఫీసుకెళ్ళగానే వంటిల్లు సర్దేసి బెడ్‌రూమ్‌లోకి వచ్చింది సంధ్య.

పెరట్లో చెట్టుమీద కూర్చొని కోయిల ఇంకా కూస్తూనే వుంది. తన అంతరంగంలోని ఏ భావావేశాన్ని పారవశ్యంతో అలా గొంతులో పలికిస్తోందో? ఆ కూతకి అర్థం చెప్పమని కోయిలమ్మని నిర్బంధిస్తే పాపం అది మాత్రం ఏం చెప్తుంది?

సూర్యం ఎన్నిసార్లో అడుగుతాడు పొద్దున్నే ఆ పెరట్లో కూర్చుంటే ఏంటి లాభం అని. ఆ సమయంలో తనలో కలిగే భావ సంచలనాన్ని వివరించలేదు తను. ఒకవేళ కష్టపడి వివరించాలని ప్రయత్నించినా అతడికి అర్థం కాదు.

ఆమెకు తన పెళ్లిచూపుల్లో సూర్యం మాట్లాడిన మాటలు గుర్తొచ్చాయి. ఆరోజు తను పెద్దంచు కంచిపట్టు చీర కట్టుకుంది. అమ్మ తనకోసం చేయించిన చంద్రహారం, కాసుల పేరు వేసుకుంది. చేతులకి నాలుగు జతల బంగారు గాజులూ, అన్నీ అమ్మకోరిక మేరకు అలంకరించుకొని లక్ష్మీదేవిలా తయారయింది.

''అన్ని నగలూ అమ్మాయివేనా'' సూర్యం తల్లి అడిగింది.


''మాకు ఉన్నది ఒక్కగానొక్క కూతురు. ఇవన్నీ అమ్మాయి నగలే'' అమ్మ సమాధానంతో ఆవిడ వదనం ప్రసన్నమైంది.

''నీ హాబీస్ ఏమిటి?'' అన్నాడు సూర్యం.

ఏమని చెప్పగలదు తను? అయినా కళ్ళు మూసుకుని తన్మయత్వంతో అన్నది-

''ఉదయించే సూర్యుడిని వీక్షించడ కోయిల గొంతుతో శృతి కలిపి పాడడం, వెన్నెల్లో సన్నజాజి పందిరి కిం కూర్చుని బాలమురళీకృష్ణ పంచ రత్న కీర్తనలు వినడం...''

సూర్యానికి ఆమె అర్థం అయీ కా ్లనిపించింది. అయినా అతడు పైకి ఏమీ అనలేదు. సంధ్య తండ్రి ఇచ్చే రెండు లక్షల కట్నం అతడిని మాట్లాడనీయలేదు.



ఎక్కడ నుంచి వచ్చాయో చిలుకలు! జామపళ్ళకోసం వచ్చి కొమ్మలపై వాలాయి. ఆ జామపళ్ళన్నీ తమ స్వంతమే అయినట్లు ఎంత దర్జాగా తింటున్నాయో!

సంధ్యకి వాటిని చూస్తే ముచ్చటేసింది.

★★★

ఆరోజు ఆదివారం సూర్యం ఇంటి దగ్గరే ఉన్నాడు. సంధ్య సండే స్పెషల్‌గా అతడికిష్టమని వెజిటబుల్ పలావ్ తయారు చేస్తోంది.

కాలింగ్ బెల్ మ్రోగింది.

సూర్యం వెళ్ళి తలుపు తీశాడు. అతని ఫ్రెండు అనంతరావు సతీసమేతంగా వచ్చాడు.

సంధ్య చేస్తున్న పని ఆపేసి అతిథుల్ని ఆహ్వానించడానికి ముందుగదిలోకి వచ్చింది.

''సంధ్యా ఇతను నా ఫ్రెండు అనంతరావు, అతడి భార్య సంగీత'' వచ్చిన వాళ్ళని సంధ్యకి పరిచయం చేశాడు సూర్యం.

''కూర్చోండి... మంచినీళ్ళు కావాల మర్యాద చేసింది సంధ్య.

''ఆ... ఇవ్వండి. బాగా కూల్‌గా ఉ వేగానీ దాహం తీరదు'' కుర్చీలో కూర్చుంటూ అంది సంగీత.

సంగీత బాగానే వుందికానీ అతిగా మేక చేసుకోవడం వల్ల ఎబ్బెట్టుగా అనిపించింది సంధ్యకి.

''సంధ్యా! కాస్త ఆ టీవీ ఆపెయ్, హాయిగా కబుర్లు చెప్పుకుందాం'' అన్నాడు సూర్యం. సంధ్య టీవీ ఆపేసి వచ్చి కూర్చుంది.

''అయ్యో మీ టీవీకి రిమోట్ కొనలేదా?'' ఆశ్చర్యంగా అంది సంగీత.

''అసలు ఈ టీవీ అమ్మేసి డబుల్ స్పీకర్ విత్ రిమోట్ కొందామనుకుంటున్నాను'' సంజాయిషీ ఇస్తున్నట్టు అన్నాడు సూర్యం.

వాళ్ళకి ఇల్లంతా చూపించింది సంధ్య.

తన పెరటి తోట చూసి సంగీత మెచ్చుకుంటుందనుకుంది సంధ్య.

కానీ ఒక్క క్షణం ఆగి అంది సంగీత-

''అయ్యో ఇంత స్థలం ఇలా ఊరకే వదిలేశారేంటి? ఇక్కడో నాలుగు గదులేసి అద్దెకిస్తే నెలకి ఐదు వేలకి తక్కువరాదు''

ఔను నిజమే, తనకి ఈ ఆలోచన ఎందుకు రాలేదో అనుకున్న సూర్యం సంగీత వంక మెచ్చుకోలుగా చూశాడు.

''ఏమండీ... అక్కడ నిజంగానే గదులు కట్టిస్తారా'' తన పెరటితోట వైపు చూపిస్తూ అడిగింది సంధ్య.

సూర్యానికెందుకో ఆ క్షణాన సంధ్య ముఖం చూస్తే జాలేసింది.

''పిచ్చిదానా... నీకసలు ఏమీ తెలీదు. ఈ మహానగరంలో ఏమాత్రం ఖాళీ స్థలం వున్నా అక్కడ గదులు కట్టించి అద్దెకివ్వాలని చూస్తారు ఎవరైనా?''

''కానీ... పచ్చని మొక్కలు తీసేయాల్సొస్తుందిగా''

''ఓహ్, అదా... పోనీలే కుండీలు కొని అందులో మొక్కలు పెంచుదువుగాని'' అనునయంగా అన్నాడు సూర్యం.

ఆమె మనసు నిండా ఏదో వెలితి.

అలవాటుగా ఆరోజు కూడా ఉదయాన్నే స్నానం ముగించుకొని పెరటితోటలోకి వెళ్ళింది సంధ్య.

ఎందుకో ఆరోజు పూలచెట్లన్నీ దిగులుగా కనిపిం

ఆదుర్తి బాల

చాయి. వాటి సహజమైన పచ్చదనాన్ని కోల్ యి బూడిద రంగుకి మారినట్టు అనిపించాయి.

అక్కడికి కొద్దిదూరంలో ఉన్న థర్మల్ ద్యుత్ ప్రాజెక్టులో డస్ట్ కంట్రోల్ సిస్టమ్ పనిచేయట్లేదుట. దాంతో ఎక్కడ చూసినా దుమ్ము తెరలు తెరలుగా ఎగిరొచ్చి పడుతోంది.

ఇంకా కొద్ది రోజుల్లో ఈ మొక్కల్ని సే అదృష్టం ఉండదు తనకి. ఈ పూలతోట స్థానంలోనే కాంక్రీటు గోడలు లుస్తాయి.

జామపళ్ళకోసం వచ్చే చిలుకలూ, క ల గీతాలు కనుమరుగవుతాయి తనకి.

సంధ్యకి ఆప్తమిత్రుల్ని కోల్పోయినట్ల దుఃఖం ముంచుకొచ్చింది. అప్పటికి అరగంట నుంచీ సంధ్యనే గమనిస్తు సూర్యానికి ఆమె బాధ కొద్ది కొద్దిగా అర్థమవుతోంది. భర్త ఇంకా డబ సంపాదిస్తే బాగుండు అనుకునే ఆడవాళ్ళని చూశాడు కానీ కేవలం మొక్క పెరగడం కోసం ఇల్లు కట్టి అద్దె కిద్దామంటే వద్దనే స్త్రీని మొదటిసారిగా చ స్తున్నాడు తను.

''ఏమండీ'' సూర్యానికి టీ అందిస్తూ మెమ్మదిగా పిలిచింది సంధ్య.

''ఏమిటి నీ బాధ?'' నిర్లిప్తంగా కూర్చు న్న సంధ్య వంక చూస్తూ అన్నాడు సూర్యం.

ఒక పత్రికలోంచి కట్‌చేసిన కాగితం డికిచ్చి మౌనంగా నిల్చుంది.

''ఈ మేడలూ, మిద్దెలూ వాటిమీద చ్చే ఆదాయాలూ, సౌఖ్యాలూ... ఇవే కాదండీ సంపదలంటే. సృష్టిలో ఉన్న చెట్లూ, చేమలూ, అడవులూ, నదులూ ఇవి కూడా సంపదలే. మనిషి ఆరోగ్యంగా బతకడానికి భగవంతుడి చ్చిన అపురూప సంపదలు. వీటిని మ అపురూపంగా కాపాడుకోవాలి. ప్రకృతిలోని పశువులూ, పక్షుల లాగే వ కూడా ప్రకృతిలో ఓ భాగమే. కానీ విజ్ఞానాన్ని పెంచుకున్న మనిషి వివేక కోల్పోయి తన స్వార్థ ప్రయోజనాలకోసం అడవుల్ని నరికేసి ప్రాకృతిక స తుల్యాన్ని దెబ్బతీస్తున్నాడు. వంద ఎకరాల మేర విస్తరించిన అడవి ఐదు వం టన్నుల కార్బన్‌ని పీల్చి వేసే ప్రాణి కోటిని రక్షిస్తోందిట. కానీ ఈ కాంక్రీటు అరణ్యాలూ, పెరిగిపోయిన పరిశ్రమలూ అవి విడుదల చేసే కాలుష్యాలు మనిషి ఆరోగ్యాన్ని దెబ్బతీస్తున్నాయి. ఈ కాలుష్యం వల్లే అరుదైన పక్షిజాతులెన్నో అంతరించి పోయాయి. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే ప్రాణవాయువు కొనుక్కునే రోజులూ రాకపోవు.

మెదడు కన్నా కంప్యూటర్లూ, మనిషికన్నా రోబోట్లే అవసరమనుకుంటే, సహజమైన శృంగారం కోరుకోకుండా కాముకత్వాన్ని ప్రేరేపించే వయాగ్రాలే అవసరమనుకుంటే మనుషుల మధ్య ఏ ఆత్మీయతలూ వుండవు. నీతి నియమాలుండవు''



చదవడం ముగించిన సూర్యం టీ తాగడం కూడా మరిచిపోయి ఆమెనే చూస్తూ వుండిపోయాడు.

''మీరే చెప్పండి వంద ప్లాస్టిక్ పూలున్నా ఓ గులాబీ ఇచ్చే సౌరభాన్ని ఇవ్వగలవా? ఒక్క తుమ్మెదనైనా ఆకర్షించగలవా? ఎన్ని ఏసీ మిషన్లు బిగించినా ఓ ప్రాతఃకాల చల్లదనాన్నీ, స్వచ్ఛతనీ ఇవ్వగలవా? కృత్రిమమైనవి ఎప్పుడూ సహజత్వాన్ని చేరుకోలేవు''

సంధ్య తను చెప్పదల్చుకున్నది చెప్పేసి వంటింట్లోకెళ్ళిపోయింది. సూర్యం అలా ఆలోచిస్తూనే వుండిపోయాడు.

★★★

సాయంత్రం సూర్యం ఆఫీసు నుంచి వస్తూనే ఓ చిన్న కుండీలో ఉన్న గులాబీ మొక్కని సంధ్యకిచ్చాడు.

అతడు అందించిన మొక్కవంకే చూస్తూ ''ఏమిటండీ ఇది'' అన్నది సంధ్య సంభ్రమంగా.

''నీ తోటలోకి కొత్త అతిథి వచ్చిందోయ్. నువ్వెప్పుడూ అంటావుగా తెల్ల గులాబీ మొక్క నాటాలని. ఇవాళ ఆఫీసు నుంచి వస్తుంటే గుర్తొచ్చింది. అందుకే నర్సరీకెళ్ళి కొనుక్కొచ్చాను.''

సంధ్య అతని వంక నమ్మలేనట్టు చూస్తోంది.

''ఏమిటలా చూస్తావ్. ముందర నాకు టీ ఇచ్చి తరువాత నీ గులాబీ మొక్క నాటుకో, తెల్సిందా'' నవ్వుతూ అన్నాడు సూర్యం.

''మరి అక్కడ ఇల్లు కట్టిస్తానన్నారు..''

''ఇల్లూ లేదు, గిల్లూ లేదు. అది నీ నందన వనం. దాన్ని పాడు చేసే హక్కు నాకు లేదు.''

## టెర్రరిస్ట్ నాగ్?

**ఇదెలాగూ టెర్రరిస్టుల కాలం. టెర్రరిస్టులకున్న గ్లామర్ మరెవరికీ లేదు. అందుకేనేమో నాగార్జున నటించిన 'అంగారే' హిందీ పిక్చర్‌ని తెలుగులోకి డబ్ చేస్తున్నారు. టైటిల్ 'టెర్రరిస్ట్' (అదైతేనే హిట్ అవుతుందనేమో). అలా అని ఈ సినిమాలో కామెడీ లేదా అంటే... ఉంది. చక్కని కామెడీ ట్రాక్‌ని స్పెషల్‌గా షూట్ చేశారు. అంతేకాదు, కమెడియన్స్‌కి ఓ సాంగ్ కూడా పెట్టారు. మరో ప్లస్ పాయింట్ సొనాలీ బెంద్రే. సొనాలీకి తెలుగులో కూడా ఎంత గ్లామరుందో మనకి తెలిసిందే! ఇది పూర్తి మాస్ మసాలా చిత్రం నాగార్జునకి.**

-రాధ

అతడిచ్చిన గులాబీ మొక్కని సుతారంగా ముద్దుపెట్టుకుంది సంధ్య.

''ఆ ముద్దు ఇవ్వాల్సింది అక్కడ కాదు ఇక్కడ'' ముందుకు వంగి తన చెంప చూపిస్తూ అన్నాడు సూర్యం.

ఆ మాటలకి సంధ్య చెక్కిళ్ళు అరుణవర్ణాన్ని సంతరించుకున్నాయి.

★★★

నడి రాత్రి వేళ మల్లెల సుగంధాన్ని మోసుకొచ్చిన ఓ చిరుగాలి కెరటం సంధ్యని నిద్రలేపింది. ఆ నిశ్శబ్ద వాతావరణంలో వెన్నెల స్నానాలు చేస్తూ విరగబూసిన మల్లెపొద సంధ్యవంకే చూస్తోంది.

పర్యావరణ పరిరక్షణ కోసం అంతర్జాతీయ సదస్సులు నిర్వహిస్తే సరిపోదు. మార్పు ముందుగా వ్యక్తిపరంగా రావాలి అనుకుంది సంధ్య.